కర్నూలు | నంద్యాల
వార్త
5 నవంబర్ 2025 బుధవారం పేజీలు 4


# ఎమ్మిగనూరులో జిల్లా కలెక్టర్, ఎస్పీ పర్యటన..!

**: చండీ హోమంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ**
**: ప్రభుత్వ వైద్యశాల, అన్న క్యాంటీన్‌లను ఆకస్మిక తనిఖీ**

**ఎమ్మిగనూరు నవంబర్ 04, ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు పర్యటనలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం శ్రీ కృష్ణ కాలచక్రం 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ గ్రౌండ్‌లోని యజ్ఞంలో 4వ రోజు ఘనంగా నిర్వహిస్తున్న హనుమాత్ సహిత సుబ్రహ్మణ్య హోమములు, చండీ హోమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,



ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చిల్డ్రన్ ఓపీ, రేడియాలజీ, జనరల్ సర్జరీ, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ, ప్రసవానంతర వార్డు లను ఆకస్మిక తనిఖీ చేస్తూ రోగులతో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మాట్లాడి వసతులు, వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ లో ఉన్నటువంటి అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసి భోజనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషా ఫణి, మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం రహదారి ఘాట్‌లో..
# విరిగిపడ్డ కొండచెరియలు

**: శ్రీశైలం రోఫ్‌వె వద్ద జారిపడ్డ బండరాయి**





**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు4, ప్రభాతవార్త :**
గత రెండు రోజుల నుండి కురుస్తున్న బారీ వర్షాల కారణంగా శ్రీశైలం, సుండిపెంటలో వర్షం నీరు పొంగిపోర్లుతున్నాయి. రహాదారులన్ని నీటి మడుగులతో నిండుకునా న్నయి. వర్షం నీటితో కొన్ని ప్రాంతాల్లో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురి అయ్యారు. ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం టు హైదరాబాద్ రహాదారి ఘాట్ డ్యాం వ్యూపాయింట్ స్వీచ్ యార్డ్ మధ్యలో కొండ మీద నుండి రాళ్ల జారి రోడ్డు ప్రక్కన పడ్డాయి. రాళ్ల జారిపడే క్రమంలో చెట్లు కూడా విరిగిపడ్డాయి. కొండ రాళ్లు జారిపడే క్రమంలో వాహనాల రాకపోకలు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం లేదు. హైదరాబాద్, శ్రీశైలంకు వచ్చే వాహానాల రాకపోకలు కొనసాగుతునా న్నయి. అదే విధంగా శ్రీశైలంలో పాతళగంగ రోఫ్‌వే వద్ద పెద్ద బండరాయి జారి క్రిందకు పడింది. దానితోపాటు చెట్లు కూడా విరిగిపడ్డాయి. సమీపంలో అటువైపు ఎవ్వరు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం లేదు. భక్తులు పాతళగంగ వైపు పుణ్యస్నానాలు అచరించే రహాదారి కావడంతో విరిగిపడ్డ చెట్లను తోలగించే పనిలో అధికారులు, స్థానికులు నిమగ్నం అయ్యారు.





# ఆగని..వర్షాలు..!



## మరో మూడు రోజులు వర్ష సూచన..
## మరో అల్పపీడనం

**మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే.. తుఫాను ఆగిపోయిందని అనుకుంటున్నా సమయంలో... వర్షాలపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో వాయువ్య దిశగా గాలులు వీస్తున్నాయి. అలాగే.. ఉపరితల చక్రవాత ఆవర్తనం ఒకటి విదర్భ దాని సమీపంలోని మరత్వాడ ప్రాంతంలో సగటు సముద్ర మట్టం నుండి 0.9 కి మీ ఎత్తులో ఈరోజు ఏర్పడింది. వీటి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.**

**కర్నూలు, నవంబర్ 4, ప్రభాతవార్త :**
తెలుగు రాష్ట్రాలను వర్షాలు వీడటం లేదు. వాతావరణంలో భిన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత రెండు రోజుల నుంచి పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఇలాంటి సమయంలో భారత వాతావరణ శాఖ ఓ కీలక అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. కాగా బంగాళాఖాతం లో మరో అల్ప పీడనం ఏర్పడనుందనే అంచనాలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మొంథా తుఫాను బీభత్సం నుంచి తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. ఇదే సమయంలో వాతావరణ శాఖ మరో బాంబు పేల్చింది. బంగాళాఖాతంలో మరొక అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్ ప్రాంతం లో ఈ అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వర్షాలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వానలు పడతాయని వెల్లడించింది. బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని వెల్లడించింది. ఏపీలోని ఉత్తర కోస్తా లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా తో పాటుగా రాయలసీమలోనూ మోస్తరు నుంచి తేలిక పాటి వర్షాలు పడతాయని వాతవరణ శాఖ అంచనా వేస్తోంది. బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని, గంటకు ముప్ఫయి నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. అటు తెలంగాణలో రానున్న మూడు రోజుల వానలు కురుస్తా యని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు అండమాన్ లో అల్పపీడనం ఏర్పడితే ఆ ప్రభావంతో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. అండమాన్ లో ఏర్పడే అల్పపీడనం బలపడితే భారీ వర్షాలు మరోసారి తప్పవని అంచనా వేస్తున్నారు. ఈ మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వెల్లడించింది.

# మీడియాపై..
# న్యాయపోరాటం

**: వైయస్సార్సీపి అధికార ప్రతినిధి శ్యామల**
**: పోలీసుల విచారణపై మీడియాలో తప్పుడు కథనాలు వచ్చాయంటూ ఆగ్రహం**

**కర్నూలు, నవంబర్ 04, ప్రభాతవార్త :**



తనపై మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలపై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘పోలీసుల విచారణలో నేను చెప్పని విషయాలు చెప్పినట్లు మీడియాలో ప్రచారం చేస్తున్నారు.. వైఎస్ జగన్ ఇచ్చిన స్క్రిప్టును చదువుతున్నానని పోలీసులతో చెప్పానని రాశారు. నేను స్క్రిప్టు చదువుతున్నానని పోలీసు లతో చెప్పానా.. ఈ విషయాలు బయటికెలా వస్తున్నాయి? ఇలా తప్పుడు వార్తలు రాస్తూ.. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. లీగల్ గా ఫేక్ యెల్లో మీడియాపైన పరువునష్టం దావా వేసి న్యాయ పోరాటం చేస్తాం’ అని అన్నారు. కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై యాంకర్ శ్యామల పెట్టిన పోస్ట్‌లకు పోలీసులు నోటీసులు ఇవ్వడంతో విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామలపై కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఓవ్యక్తి నుంచి కర్నూలు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు ఆధారంగా శ్యామలతో పాటుగా 27 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బస్సు ప్రమాదానికి కారణమైన బైకర్ శివశంకర్ బెల్టు షాపులో మద్యం కొనుగోలు చేశారంటూ యాంకర్ శ్యామల ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలోనే దుష్ప్రచారం చేస్తున్నారంటూ వీరిపై కేసు నమోదైంది.

# కార్తీక దీపోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు..



**కర్నూలు కార్పొరేషన్. నవంబర్ 4.ప్రభాతవార్త :**
నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్‌కర్నూలు నగరంలోని కేసీ కెనాల్ వినాయక ఘాట్ వద్ద బుధవారం జరగనున్న కార్తీక దీపోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్తీక దీపోత్సవం సందర్భంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రజా సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ సూచించారు. ఘాట్ ప్రాంగణంలో తగిన లైటింగ్, వేదిక, సౌండ్ సిస్టం, తాగునీరు, పారిశుద్ధం, గజ ఈతగాళ్ళ వంటి భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ విషయాల్లో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సుందరమైన వాతావరణంలో కార్తీక దీపోత్సవం నిర్వహించేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. అంతకన్నా ముందు కమిషనర్ క్యాంపు కార్యాలయంలో కార్తీకదీపం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా దేవనగర్ వైపు వెళ్లే సీసీ రహదారి పనులను పరిశీలించిన కమిషనర్, రోడ్డు ఇరువైపులా గ్రీనరీ నాటాలని, ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ గిరిరాజ్, గంగాధర్, ఏఈ భాను, తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్లో ఎల్ ఎల్ సి కి నీళ్లుఇచ్చి ఆదుకోవాలి

**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 4 ప్రభాతవార్త :**
అధిక వర్షాల కారణంగా ఖరీఫ్ సీజన్ లో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు రబి సీజన్ లో ఎల్.ఎల్.సి కి నీరు ఇచ్చి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ , డాక్టర్ ఎ.సిరి వినతి పత్రం అందజేసిన కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి , ఎమ్మిగనూరు నియోజకవర్గంశాసనసభ్యులు బి.వి.జయనాగేశ్వర రెడ్డి , ఆదోని నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జి కె.మీనాక్షి నాయుడు డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ టిప్పు సుల్తాన్, ఉషేన్ సాహెబ్, నీటి సంఘాల అధ్యక్షులు ప్రసాద రావు, అనంత సేనా రెడ్డి, ఎన్.రమాకాంత్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి , ఎన్.గోవర్ధన్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, ధర్మా రెడ్డి, చంద్రశేఖర్, రామస్వామి మొదలగు వారు.



# పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**ఎమ్మిగనూరు రూరల్ నవంబర్ 04 ప్రభాతవార్త:**
పట్టణ సమీపంలో ఉన్న సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ సిరి. మంగళవారం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ సిరి మాట్లాడుతూ సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా తూకాలు నిర్వహించాలని, అలాగే రైతులు పట్ల దురుసగా ప్రవర్తిస్తే సహిచ్చేది లేదని అన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ రైతులు మేడం మా పండించిన పంట



గిట్టుబాటు ధర కల్పించడం కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. కానీ ఎక్కువ వర్షాలు వల్ల తేమశాతం ఎక్కువగా ఉన్నది కాబట్టి తేమశాతం12 నుండి 20 ఉన్న కూడా కొనుగోలు చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నామని కలెక్టర్ ను రైతులు అడిగారు. మీ సమస్యలను పై అధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో, తహసిల్దార్ శేష ఫణి, అధికారులు, జిన్నిగ్ మిల్లు ఓనర్లు రైతులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా.. సిఎం రిలీఫ్‌ఫండ్

**కొలిమిగుండ్ల, నవంబరు 4, ప్రభాతవార్త:**
పేదలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్ ఉంటుందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్రశివానందరెడ్డిలు అన్నారు. వారు మంగళవారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో వెంకటలక్ష్మీకి రూ.3.50 లక్షలు, సరస్వతికి రూ.55 వేలు, చెట్ల జయన్నకు రూ.25,743లు మంజూరైన చెక్కులను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని నిరుపేద కుటుంబాల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసి భరోసా కలి ్పస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమ అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నందికోట్కూరు టిడిపి కన్వీనర్ సురేంద్రనాథ్‌రెడి ్డ, కొత్తపల్లి టిడిపి కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, జహరుల్లా తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతలపై జీఎస్టీ భారం..
# అందని తగ్గింపు ధరలు..!

- కాంప్లెక్స్ ఎరువుల రేట్లు పెంచిన కంపెనీలు..
- ఒక్కో బస్తాపై రూ.50 నుంచి రూ.100 వరకు బాదుడు..
- భారం రైతులపై..లాభాలు కంపెనీల ఖాతాల్లోకి..!
- సబ్సిడీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం..
- జీఎస్టీ తగ్గింపు సంబరాలు.. రైతన్నలకు గింగరాలు..



**“ఒకవైపు అతివృష్టి..మరోవైపు పంటల నష్టంతో పాటు పలు కారణాలతో సేద్యం భారంగా మారిన అన్నదాతలపై పెరిగిన కాంప్లెక్స్ఎరువుల ధరలు మరింత భారంగా మారాయి.. ఒక్కొ కాంప్లెక్స్ ఎరువుల బస్తాపై రూ.50 నుంచి రూ.100 వరకు కంపెనీలుధరలు పెంచేసాయి.. ఎరువుల ముడి పదార్థాల దిగుమతులపై జీఎస్టీ తగ్గినప్పటికీ కంపెనీలు మాత్రం ధరలు తగ్గించలేదు సరికదా మరింత పెంచాయి..కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చేందుకు నిరాకరించడమే ఇందుకు కారణంగా కంపెనీలు చెబుతున్నాయి..దీంతో పెరిగిన ఎరువుల ధరల రూపేణా రైతులపై అదనపు భారం పడుతోంది.. జీఎస్టీ తగ్గింపు పేరుతో అట్టహాసంగా సంబరాలుచేస్తూ రహస్యంగా తమను మోసం చేయడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు”..**

**కోసిగి, నవంబరు 4, ప్రభాతవార్త**
కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం నిశ్శబ్దంగా రైతాంగంపై ఎరువుల భారం మోపుతోందా..అంటే నిజమేనని తాజా పరిణామాలుచూస్తే అనిపిస్తోంది.. ఎరువుల ధరలు మళ్లీ పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.. కాంప్లెక్స్ ఎరువుల రేట్లు రకాన్ని బట్టి 50 కిలోలబస్తాపై రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా కంపెనీలు పెంచుతున్నాయి..ఈ పెరిగిన ధరలు తక్షణం అమల్లోకి వస్తున్నాయి..ప్రభుత్వ విధానాలతో అసలే సాగు ఖర్చులు తడిపి మోపెడవుతూ..పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర కాదుకదా కనీస మద్దతుధర సైతం రాని దుస్థితిని చవిచూస్తున్న రైతాంగంపై ఎరువుల ధరల బాదుడు మరింత ఆర్థిక భారం మోపుతోంది.. రబీ సాగుచేపట్టిన అన్నదాతలపై ఈ దెబ్బ పడనుంది.. అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల తయారికి ఉపయోగించే ముడి పదార్థాల ధరల్లో హెచ్చు తగ్గులు, డాలర్ మన రూపాయి మారకం విలువ అంతకంతకూ క్షీణిస్తున ్నందున ఉత్పత్తి వ్యయం పెరిగిందని, అందువల్లధరలు పెంచుతున్నామని దేశంలోని ప్రముఖ కంపెనీలు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది..కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉన్నఇఫ్కో (ఐఎఫ్ఎఫ్‌సిఓ), క్రిబ్‌కో తదితర సంస్థలు సైతం ఎరువుల ధరల పెంపునకు సై అన ్నట్లు సమాచారం..పెంచిన ధరల వివరాలనువారి వారి సంబందిత డీలర ్లకు తెలియపరిచినట్లు తెలుస్తోంది.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఈ కంపెనీలు కొత్త ధరల ప్రతి పాదనలను ఇప్పటికే అందజేసినట్లు తెలుస్తోంది.. కొన్ని కంపెనీలు అమలు అవుతున్నాయి కూడా..

**రాయితీ ఇవ్వని కేంద్ర ప్రభుత్వం:**
యూరియా మినహా ఎన్‌పికే(నత్రజని, ఫాస్పరస్, పొటాషియం) ఎరువులకు పోషకాధారిత సబ్సి డీ(ఎస్‌బీఎస్) పథకాన్ని మోడీ ప్రభుత్వంఅమలు చేస్తోంది.. ప్రతి 6 నెలలకోసారి ఎన్‌పికే ఎరువులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీ వాటా ఎంతనో నిర్ణయిస్తుంది.. ధరలు పెరిగినప్పుడు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం రాయితీని పెంచిన పక్షంలో వాటికి ధరలు పెరగవు.. కానీ ప్రభుత్వం రాయితీని తగ్గించుకునే పనిలో పడింది.. పైగా ఎరువుల వాడకాన్ని రైతులతో తగ్గింపజేసి రాయితీ నిధులను తగ్గించుకోవాలని చూస్తోంది..

• వివరాలు 2లో

# రైతులు తమ పంటకు తామే ధర.. నిర్ణయించే స్థాయికి ఎదగాలి

**: రైతు సంక్షేమమే ప్రకృతి వ్యవసాయ ధ్యేయం- జిల్లా కలెక్టర్**

**నంద్యాల, నవంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి**
రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించి తమ పంటకు తామే ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లో డి.పి.యం.యు ఆధ్వర్యంలో జరుగుతున్న టీ-ఐసీఆర్‌పీ ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించి తమ పంటకు తామే ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలని, మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఒక లక్ష ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విస్తరింపజేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం, వ్యవసాయ శాఖలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 50 వేల మంది రైతులు మాత్రమే పాక్షికంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తుండగా, పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు 6,000 మంది ఉన్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయం విస్తరణలో మహిళా సంఘాల పాత్ర అత్యంత కీలకం అని కలెక్టర్ పేర్కొన్నారు. వారు గ్రామ స్థాయిలో రైతులను ప్రేరేపిస్తూ, సహకార వ్యవస్థల ద్వారా పద్ధతుల అమలులో ముందుండాలని సూచించారు. ఇంటి వద్ద కిచెన్ గార్డెన్లు, అంగన్వాడీ సెంటర్లు మరియు పాఠశాలల్లో పెరటి తోటలు ఏర్పాటు చేసి, భావితరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని టి-ఐసీఆర్‌పీలకు కలెక్టర్ సూచించారు. ప్రతి టి-ఐసీఆర్‌పీ ఒక ఆదర్శ రైతుగా ఎదిగి, ఇతరులను ప్రకృతి వ్యవసాయం వైపు మార్చేలా ప్రేరేపించాలన్నారు. పురుగు తెగుళ్ల నివారణకు రసాయనాల బదులు కషాయాలు వాడాలని, యూరియా-డిఏపీ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అలాగే, గట్లపై చెట్లను నాటి పర్యావరణ సమతౌల్యం కాపాడాలని పేర్కొన్నారు. మొక్కలకు అవసరమైన పోషకాలు సమతుల్యంగా అందించాలని, 365 రోజుల పాటు పంట వైద్యాన్ని పాటించడం ద్వారా భూసారం పెంచవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరి చేత సాధ్యమేనన్నారు. అందరూ నైపుణ్యం కలిగిన రిసోర్స్ పర్సన్‌లుగా ఎదిగి, ఏపిసియన్ఫ్ ప్రాజెక్టు లక్ష్యాలను నెరవేర్చాలని, రైతు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.సి. మద్దిలేటి, డిపిఎం శ్రీనివాసులు, ఏడిపిఎం అబ్దుల్ సలాం, జిల్లా ఎన్ఎఫ్ఏలు, డి.టి.టిలు, టీ-ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.



# అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేలా.. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..!

– సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



**దేవనకొండ, నవంబరు04, ప్రభాతవార్త;** అధిక వర్షాల వల్ల నష్టపోయిన మండల రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్ష అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన ఎంపీడీఓ జ్యోతి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లోని సమస్యలను అధికారులు దృష్టికి తీసుకొచ్చినప్పుడే పరిష్కారమవు తాయన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు తనవంతుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఎంపీపీ లక్ష్మీదేవి మాట్లాడుతూ మండలంలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొని వస్తే తనవంతుగా పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ఎంపీడీఓ జ్యోతి మాట్లాడుతూ అతివృష్టి వల్ల పత్తి, ఉల్లి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందన్నారు. ఆర్అండ్‌బి అధికారులు రెండు సర్వసభ్య సమావేశాలకు హాజరుకాకపోవడంపై వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. వ్యవసాయ అధికారి ఉషారాణి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో 75 వేల ఎకరాలు రైతులు పంటలు సాగు చేయడం జరిగిందని, ఇదులో అధికంగా పత్తిని సాగుచేశరని, ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ వంద శాతం పూర్తి చేశామన్నారు. ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి పడాల్సిన వర్షపాతం కంటే 30 శతం వర్షం ఎక్కువగా పడిందన్నారు. మండలంలో 3824 ఎకరాలు ఉల్లి పంట నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. త్వరలోనే ఉల్లి రైతులకు డబ్బులు జమ అవుఆయన్నారు. సీసీఐ ద్వారా పత్తిని కొఅమ్ముకునేందుకు స్లాట్ బుకింగ్ చేసుకుని, తేమశాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. తహసీల్దార్ సుదర్శనం మాట్లాడుతూ మండలంలోని 25 వేల రైస్‌కార్డులు ఉండగా లబ్ధిదారులకు స్మార్ట్‌కార్డులను పంపిణీ చేశమన్నారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను అందిస్తుమన్నారు. మండలంలోని భూ రీ సర్వే జరిగిన గ్రామాల్లో అవగాహన లోపం వల్ల తప్పుల తడకలు జరిగాయన్నారు. ఏపీఓ రాజునాయక్ మాట్లాడుతూ మండలంలో 10,500 జాబ్‌కార్డులు ఉన్నాయని, జాబ్‌కార్డులో ఉన్న ప్రతి కూలీకి వేతనం 307 చెల్లించడం జరుగుతుందన్నారు. జాబ్‌కార్డులో ఉన్న ప్రతి కూలీకి ఈకేవైసీ చేయడం జరిగిందన్నారు. కోటి రూపాయల మేర ఉపాధి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఏపీఎం మధులక్ష్మమ్మ మాట్లాడుతూ మహిళల జీవనోపాధి కోసం బ్యాంకు లింకేజీ శ్రీనిధి ద్వారా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. టీడీపీ ఎంపీటీసీ విజయభాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ తప్పు పట్టేందుకు ఇది రాజకీయ సమావేశం కాదని ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కిట్టు, డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, పంచాయతీరాజ్ ఏఈ ఉదయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీమోహన్, ఎంఈఓలు తిమ్మారెడ్డి, విజయనిర్మలదేవి, పశువైద్యాధికారి వెంకటేష్, తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయభాస్కర్, సీహెచ్ఓ భాగ్యలక్ష్మి, మైనర్‌ఇరిగేషన్ అధికారి సోమన్న, ఎంపీటీసీలు విజయభాస్కర్గౌడ్, తిమ్మప్ప, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, రాముడు, ఉషారాణి, సర్పంచులు అరుణ్‌కుమార్, సీసీ రెడ్డి, చిన్నరామప్ప, నాగరాజుగౌడ్, మహేశ్వర్‌రెడ్డి, నరసింహయ్యస్వామి, మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు రఫీ, శివశంకర్‌సింగ్, తులసిమోహిని, సునీత, సతీష్ పాల్గొన్నారు.

## అన్నదాతలపై జీఎస్టీ భారం.. అందని తగ్గింపు ధరలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రభుత్వం రాయితీని పెంచేందుకు ఇష్ట పడకపోవడంతో కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయానికి తగ్గట్టు ధరలు పెంచుకుంటూపోతున్నాయి..

**రైతులకు జీఎస్టీ తగ్గింపు ఫలాలేవీ:-**

విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఎరువుల తయారీ ముడి పదార్థాలపై ఇంతకు ముందు జీఎస్టీ 18 శాతం ఉండగా ఇప్పుడు రెండు శ్లాబులతో 5 శాతానికి తగ్గింది.. జీఎస్టీని అంతగా తగ్గించినప్పుడు ఆ మేరకు ఉత్పత్తి వ్యయం తగ్గి రైతులకు ధరలు తగ్గాలి.కానీ అందుకు విరుద్ధంగా ఎరువుల ధరలు పెరిగాయి..కంపెనీలు మాత్రం జీఎస్టీ తగ్గినా అంతకంటే ఎక్కువ అంతర్జాతీయ మార్కెట్లో ముడి పదార్థాల ధరలు హెచ్చుగా ఉన్నాయని వాదిస్తున్నాయి.. ఏది ఏమైనా జీఎస్టీ తగ్గింపు ఫలాలు కంపెనీలకు తప్ప రైతులకు
కాదని తేలిపోయింది..

**రబీ సాగుదారులపై తప్పని అదనపు భారం:-**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైతాంగం ఏటా ఖరీఫ్, రబీ కలుపుకుని లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులను వినియోగిస్తున్నట్లు అంచనా..పెరిగిన ధరల వలన ఏడాదికి కోట్లలోనే అదనపు భారం రైతాంగంపై పడుతుందని అంచనా వేస్తునా న్రు..పెరిగిన ధరలు తక్షణమే అమల్లోకి వస్తున్నందున ప్రస్తుత రబీ సాగుదారులపై కూడా అదనంగా భారం పడుతోంది.. మోడీ సారథ్యంలో కేంద్రంలో ఉన్నఎన్‌డిఏ ప్రభుత్వం చేపట్టిన తాజా జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రజలకే అందుతున్నాయంటూ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగాసభలు, సమావేశాలతో కూటమి ప్రభుత్వ సారథ్యంలో ప్రభుత్వం హోరెత్తిస్తూ పండుగ చేసుకోవాలంటూ ఊదరగొడుతున్నారు..అయితే రైతులకు మాత్రం పెరిగిన ఎరువుల ధరలతో పండుగ సంగతేమో కానీ ప్రాణం మీదకు వస్తోందనడంలో ఎటువంటి సందేహం లేదు..

**రైతులకు అవసరమైన కాంప్లెక్స్ ఎరువుల ధరలు:**

| ఎరువు పేరు... | పాతధర... | పెరిగినధర... | వ్యత్యాసం. |
|---|---|---|---|
| 10-26-26 | 1.720... | 1,800.. | 80 |
| 20-20-20 | 1,350.. | 1,450.. | 100 |
| 28-28-0 | 1,800.. | 1,850.. | 50 |
| 14-35-14 | 1,800.. | 1,900.. | 100 |
| 16-20-0 | 1,350.. | 1,400.. | 50 |
| 16-16-16 | 1,600.. | 1,675.. | 75 |
| 15-15-18 | 1,600.. | 1,650.. | 50 |

## నాబార్డు - కేడిసిసి బ్యాంకులలో రుణ సౌకర్యం కల్పిస్తాం..!

**ఆత్మకూరు, నవంబర్ 4, ప్రభాతవార్త:** నాబార్డు – కేడిసిసి బ్యాంకుల సౌజన్యంతో రైతులకు అతి తక్కువ వడ్డీతో సబ్సీడి రుణాలు అందించే విదంగా ముందుంటామని ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ షాహబుద్దిన్ అన్నారు. మంగళవారం పట్టణంలో రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన రిసోర్స్ పర్సన్ కొమ్ముపాలెం శ్రీనివాసులు మాట్లాడుతూ బా ్యంకు రుణాలు తీసుకునే ఖాతాదారులు సకాలంలో రుణాలు చెల్లించే విదంగా ముందుకు రావాలని వివరించారు. రుణం తీసుకున్న తర్వాత బ్యాంకుకు అప్పు తిరిగి చెల్లించకపోతే ఆ నష్టం మరో ఖాతాదారునిపై పడుతుందని వివరించారు. రైతులకు కావాల్సిన సబ్సీడి రుణాలు, అందిస్తూ ఇళ్ళు, కార్లు, వ్యక్తిగత రుణాలు చెల్లించే విదంగా బ్యాంకులో అవకాశం ఉందని వివరించారు. ఈ అవకాశాని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సీడి ఎరువులు, విత్తనాలతో పాటు ఇతర రుణా అవకాశాలు పెద్దఎత్తున్న కల్పించిందన్నారు. అతి తక్కువ వడ్డీతో రుణాలు అందించే విదంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవకాశాలు కల్పిస్తున్నాయని పాడిరైతులకు ఇన్సు రేన్సు, ఇతర రుణ సౌకర్యాలు కల్పించే విదంగా, స్థిరాస్తులు తాకట్టుపెట్టుకోని రుణాలు ఇచ్చే విదంగా బ్యాంకుల సేవలు ఉన్నాయని రైతులకు వివరించారు. రుణం తీసుకునే ప్రతి ఖాతాదారుడు తప్పని సరిగ్గా సివిల్ సరిచూసుకునే తర్వాతనే రుణం మంజూరు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి.వేణుగోపాల్, సొసైటి డైరెక్టర్లు ఎ.రమేష్, ప్రవీణ్‌కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ రాజాగోపాల్‌రెడ్డి, విఆర్ఎస్పీ ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి, మైనార్టీ సెల్ చైర్మన్ కలిముల్లా, అ ్రసఫ్అలి, కేడిసిసి బా ్యంకు మేనేజర్ మహ్మద్‌రసూల్, సంఘ ముఖ్య నిర్వహణ అధికారి ఎ.నాగేశ్వరరావు, సిబ్బంది, రైతులు, పాల్గోన్నారు.

## టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు



**కొత్తపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త ః** నందికోట్కూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లె మండలం నందికుంట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి, గ్రామ నాయకులు జహరుల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, టిడిపి ఇంచార్జీ మాం ్ర శివానందరెడ్డి సమక్షంలో దాదాపు 50 కుటుంబాలు టిడిపిలో చేరారు. వారిని మాండ్రశివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలు కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, మండల నాయకులు వెంకటరెడ్డి, పాపిరెడ్డి, బుచ్చిరెడ్డి,శేఖర్, శివారెడ్డి, పాల్గొన్నారు.

## మద్దతు ధరపై ప్రత్తి కొనుగోలు చేస్తాం

–ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్



**వెల్దుర్తి, నవంబర్ 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోరుతూ మద్దతు ధరపై ప్రత్తిని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్ అన్నారు.స్థానిక రైతుసేవా కేంద్రంలో మంగళవారం ఏఓ అక్బర్‌బాష అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులతో సమావేశం అయ్యారు. వారు మాట్లాడుతూ మండలంలోని ప్రత్తి రైతులు మీ గ్రామంలోని రైతుసేవా కేంద్రాన్ని సంప్రదించి మద్దతు ధర రూ.8,110కు నమోదు చేసుకోవాలన్నారు.రైతులు ప్రత్తికి మద్దతు ధర పొందాలంటే మొదట సిఎం యాప్‌లో ప్రత్తిపంటను నమోదు చేసుకొని ఆపై కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్‌ను నమోదు చేసుకోవాలన్నారు.సిసిఐ వారు మొదటి విడతగా 6 క్వింటాలు ఎకరానికి చొప్పున,రెండో విడతలో 4 క్వింటాలు ఎకరానికి చొప్పున మద్దతు ధరపై కొనుగోలు చేస్తారన్నారు.రైతులు ప్రత్తిని 8 శాతం నుంచి 12 శాతం ఉండేలా చూసుకొని బాగా ఆరిన,పొడిగా ఉన్న పత్తిని మీకు కేటాయించిన తేదీలలో జర్నింగ్ మిల్లుకు తీసుకువెళ్లాలని తెలియజేశారు. ఎన్ఎఫ్ఎస్ఎం పథకం కింద రైతులకు ఏడిఏ,ఏఓల చేతుల మీదుగా రాయితీపై పురుగులమందు లను పంపిణీ చేశారు. మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష, రైతుసేవాకేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో ఏఎస్పి ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపిఎస్ ప్రత్యేక పూజలు..!




**నంద్యాల, నవంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపిఎస్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో యం.రామ క్రిష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, నారాయణ స్వామి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపిఎస్ కి స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మిలిటరీ సుబ్బారెడ్డి, పురుషోత్తం మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో కార్తీక మాస మంగళవారం పురస్కరించుకొని స్వామివారికి తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో మహా రుద్రాభిషేకం, గందం అభిషేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. దాతల సహకారంతో భక్తులకు దద్దోజనం ప్రసాదంగా అందించడం జరిగింది. భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## కేశవరెడ్డిలో ఘనంగా జరిగిన జోనల్ క్రీడోత్సవాలు



**కర్నూలు విద్య, నవంబరు 4, ప్రభాతవార్తః** నగరంలోని కేశవరెడ్డి పాఠశాలలు తమ 7 బ్రాంచ్‌లలోని 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల మధ్య అంతర్గత క్రీడాపోటీలు వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాల మైదానంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ కేశవరెడ్డిని చిన్నారులు వివిధ నృత్యా గీతాలతో ఆహ్వానించిన తీరు ప్రేక్షకులను అబ్బురపరిచాయి. 150 మందితో జయహో నృత్య ప్రదర్శన, 500 మంది విద్యార్థులతో నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ స్థానిక వీక్షకులను మంత్ర ముగ్దులను చేశాయనడంలో అతివయోక్తి లేదు. ఈసందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలల్లో చదువులతో పాటు క్రీడలకు కూడ ఉన్నతస్థానాన్ని ఇస్తున్నామనయంలో ఈక్రీడోత ్సవాలే నిదర్శమన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులందరు క్రీడాస్ఫూర్తితో తమ తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడే మనసత్వం ఉంటే ఉన్నత శిఖరాలకు



**నంద్యాల, నవంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి :** కష్టపడే మనసత్వం ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవడము సులభమని జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. మంగళవారము సాయంత్రము నంద్యాల పట్టనంలోని రైతునగరు సమీపములోపి ఫంక్షన్‌హాల్లో జరిగిని ఇంటర్‌రైజ్ ఇన్‌స్పైర్‌అవార్డు రాయలసీయ ఎక్స్‌ప్రెస్ వే ప్రవేటు లిమిటెడ్ అద్వర్యంలో నిర్వహించిన విద్యార్తులు అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టరు ముఖ్య అథిదిగా పాల్గొనిప్రసంగించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్తులు భవిషత్తులో ఉన్నత లక్ష్యాలను సాదించడానికి స్పష్టమమైన దిశనే ఏర్పాటు చేసుకోవాలని తల్లిదండ్రులు గురువులు మెచ్చుకునేలా క్రమశిక్షణతో కృషితో ముందుకు సాగాలని సూచించారు. పదవి తరగతి ఇంటరుమీడియట్ తర్వాత దేశవ్యాప్తంగా జరుగుతున్న ఐఐటి,నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యదిక స్థాయి పోటీ నెలకోంటుందని వాటిలో విజయాలు సాదించాలంటే విశ్లేషణాత్మకంగా చదవడము అలవాటు కావాలన్నారు. ఈ సంవత్సరము దేశ వ్యాప్తంగా 17లక్షల మంది ఐఐటి పరీఓలు 25లఓల మంది నీట్ పరీఓలు రాయగా సీట్లు కేవలము లక్ష మాత్రమే అందుబాటులో ఉన్నాయని అందుకే విద్యారు:తలు పాఠ్యపుస్తకాల పట్ల మరింత శ్రర్ద చూపాలని సందేహాలు ఉంటే ఉపాద్యాయులను అడిగి తెలుసుకోవాలని చేసిన తప్పులనుంచి నేర్చుకుని ముందుకు సాగాలని కలెక్టరు సూచించారు. విద్యార్థుల ఎదుగుదల కోసం తల్లిదండ్రులు చేస్తున్న కృషిని అమె ప్రసంశించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పరిశోదనాస్పూర్థినాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. భవిషత్తులో బారత నిర్మాణానికి విద్యార్థులు సాంకేతికతతో పాటు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఇటీవ బిసి బాలికల వసతి గృహాన్ని సందర్శించిన సందర్భఉగా విద్యార్తులుయి ల్యాయిలెటు అవసరాన్ని వివరించగా నిదులు లేక పోయినా చర్యలు తీసుకుంటునని హామీ ఇచ్చానని అ వెంటనే రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే సంస్త స్పందించి అద్భుతమైన టాయిలెట్ల నిర్మించింది కలెక్టరు అబినందియారు. సంస్థ భవిషత్తులో మరిన్నిఇ సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చిందనిచెప్పారు.

## మిద్దె కూలీ తృటిలో తప్పిన ప్రమాదం

**సి.బెళగల్, నవంబరు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కంబంధాల్ గ్రామంలో బోయ తిమ్మప్ప ఇల్లు పైకప్పు దెంత విరిగి మిద్దె పైకప్పు కూలీ కింద పడింది సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు వర్షం పడుతుండగా ప్రమాదవశాత్తు మిద్దె పైకప్పు కూలింది సమయానికి అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం జరగలేదు కాబట్టి అధికారులు స్పందించి బాధితులు బోయ తిమ్మప్ప కు ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు.

## మంత్రి నారా లోకేష్‌ని మర్యాద పూర్వకంగా..



**ఆదోని, నవంబర్ 04, ప్రభాతవార్త ;** ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని మంగళవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఏపీ బెస్త సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన బెస్త రామాంజనేయులు బెస్త జయ సూర్య లు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నారాలోకేష్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెస్త సామాజిక వర్గం వారు ఎదుర్కొంటున్న సమస్యలు,గత ప్రభుత్వం బెస్త మాత్సకారులను నయవంచన చేసి జీఓ 217 ను తీసుకువచ్చి బెస్త సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు.గతం లో సముద్ర తీర ప్రాంతంలో ఉన్న మత్సకారుల కు ఎటువంటి భరోసా దక్కక సముద్రాలలో చిక్కుకుపోయి శ్రీలంక జైలులో ఏళ్లకు ఏళ్లు మగ్గిపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మత్సకారుల కోసం జీఓ 217 రద్దు చేస్తూ చేపల పెంపకం,ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తూ ప్రత్యేక కార్యాచరణ తో బెస్త సామాజిక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వం బెస్తల అభ్యున్నతి కి పాటుపడుతుందని తెలిపారు.రాబోయే రోజుల్లో బెస్త లు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని కాబట్టి ప్రభుత్వ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లాలని తద్వారా ఆంధ్ర రాష్ట్ర పురోగతికి ప్రతి ఒక్కరు బాధ్యతతో ముందుకు వెళ్లాలని బెస్త రామాంజనేయులుకు సూచించారు.ఆదోని నియోజకవర్గ టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు శ్రీ బెస్త జయ సూర్య పాల్గొన్నారు..

## జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి తనిఖీ..



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 4, ప్రభాతవార్త :** జిల్లాఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమా ఆశా దే సందర్భంగా ఈరోజు గార్గేపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశారు ఈ సందర్భంగా వైద్య అధికారులు ఏఎన్ఎం లు సూపర్వైజర్లు ఆశ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు వివిధ కార్యక్రమాలలో ముఖ్యంగా గర్భవతుల నమోదు కాన్పులు టీకాల విషయంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన లక్ష్యాలను సాధించాలన్నారు వన్ హెల్త్ అవేర్నెస్ వీక్ సందర్భంగా సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు అగ్రికల్చర్ ఫారెస్ట్ వెటర్నరీ ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ లతో సమన్వయం చేసుకొని ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని మరియు ఫోటోలు జిల్లా అధికారులకు పంపాలి అని చెప్పినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ అని బాబా ఫక్రుద్దీన్ హెచ్ ఈ ఈ ఓ డిప్యూటీ హెచ్ఈఓ శ్రీమతి పద్మావతి స్థానిక సూపర్వైజర్లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకోవాలి

: పల్లవి నరేష్ కుమార్



**పెద్దకడూరు, నవంబర్ 4, ప్రభాతవార్త :** గత వైసిపి ప్రభుత్వం హయంలో రాష్ట్రంలో నిర్మించిన 17 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వము ప్రైవేట్ సంస్థలకు అప్ప చెప్పిందని వాటిని అడ్డుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నౌలేకల్ గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ వైస్ సర్పంచ్ హనుమప్ప వైసీపీ నాయకులు హనుమంతు ఆంజనేయ అయ్యప్పలు ఉన్నారు మంగళవారం మండల పరిధిలో నౌలేకల్ గ్రామంలో వైసిపి నాయకులు కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వము వైద్య విద్యను దూరం చేస్తుందని 80 శాతం పూర్తి అయిన మెడికల్ కాలేజీ లను పూర్తి చేయకుండా వాటిని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం దారుణమని విమర్శించారు ప్రతి ఒక్కరూ కోటి సంతకాల సేకరణలో పాల్గొని ప్రభుత్వానికి ప్రజల అభిప్రాయాలు తెలియజేయాలన్నారు మెడికల్ కాలేజీలను నిర్మాణాలను ప్రభుత్వమే పూర్తిచేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పెరవలి శ్రీ రంగనాథస్వామి హుండీ లెక్కింపు

**మద్దికెర, నవంబరు04, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలోని పెరవలి శ్రీ రంగనాథస్వామి దేవస్థాంలో హుండీలను తెరిచి మంగళవారం లెక్కించారు. ఏడు నెలలకు గానూ నగదు రూ.11,13,349 వచ్చిందని, గత ఏడాది ఏడే నెలల హుండీల ద్వారా రూ.1062160 వచ్చిందన్నారు. ఈ ఏడాది గత ఏడాది కంటే రూ.51189 ఎక్కువ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వీరయ్య, ఆదోని డివిజన్ తనిఖీ అధికారి ఎస్.వెంకటేష్, పాలకమండలి చైర్మన్ పారా రవికుమార్, ముఖ్య అర్చకులు కె.రంగస్వామి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## మూడు కోట్లతో రోడ్డు పనుల నిర్మాణం ప్రారంభం



**సి.బెళగల్, నవంబరు 4, ప్రభాతవార్త :** సి.బెళగల్ మండల కేంద్రంలో హైస్కూల్ నుండి ఇండియన్ పెట్రోల్ బంక్ వరకు ప్రభుత్వం సిసి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభించింది పూర్వం 40 సంవత్సరాల కిందట నుంచి రోడ్లు నిర్మాణ పనులు సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు పత్రిక ప్రకటనలో ప్రచురించబడిన వాస్తవాలు ప్రజలకు తెలుసు ప్రజలలో ఇబ్బందులకు దృష్ట్యా కోడుమూరు శాసనసభ్యులు మరియు కెసిడిసి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి గారి సురువతో మూడు కోట్లతో రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు.

## కోవెలకుంట్ల పట్టణానికి చేరుకున్న "శ్రీ వెంకటేశ్వర" స్వామి రథయాత్ర..



**కోవెలకుంట్ల, నవంబర్ 4, ప్రభాతవార్త :** నవంబర్ నెలలో ప్రారంభం అయ్యే కార్తీకమాసం పురస్కరించుకొని కర్నూల్ నుంచి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి రథయాత్ర తో భక్తులు కాలిన దకన కోవెల కుంట్ల పట్టణానికి మంగళవారం చేరుకున్నట్లు భీమునిపాడు గ్రామం పద్మనాభ స్వామి ఆలయ కమిటీ సభ్యులు చలివేంద్ర ఆంజనేయులు తెలిపారు.అంతక ముందు పట్టణానికి చేరుకున్న భక్తి చైతన్య పాదయాత్ర కమిటీ సభ్యుల కు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత కలియుగం లో ఏకైక భగవంతుడు తిరుమల శ్రీశ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర" స్వామి ఒక్కడే అని నమ్మి పరమ పవిత్రమైన కార్తీకమాసంలో కలియుగ వైకుంఠ వాసుని చెంతకు కాలినడకతో వెళ్లి శ్రీ వారిని దర్శించుకోవడం మాపుణ్యం గా భావించి.. ఇంతకన్నా మరో మార్గం లేదని గ్రహించి ఈ మహోన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు..నవంబర్ 1వ తేదీ కార్తీక మాసం శనివారం ఉదయం 7.00 గంటలకు జిల్లా కేంద్రమైనా కర్నూల్ పాత బస్టాండ్ దగ్గర లోనీ శ్రీ చెన్న కేశవ స్వామి, దేవాలయం నుండి భక్తి చైతన్య పాదయాత్ర కమిటీ సభ్యుల ఆద్వర్యంలో తిరుమలకు 14 వ సారి కలియుగ ప్రత్యక్ష దైవం "శ్రీ వేంకటేశ్వర" స్వామి, రత యాత్రతో పాటు భక్తి చైతన్య పాదయాత్ర చేపట్టడం ఆనవాయితీగా వస్తోందని వారు అన్నారు. ఈ భక్తీ చైతన్య పాదయాత్ర లో పాల్గొనేందుకు కర్నూల్ నగర ప్రాంతం లోని భక్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందినా భక్తాదులందరూ కూడా పాల్గొంటా రన్నారు.అనంతరం భక్తి చైతన్య పాదయాత్ర లో పాల్గొన్నా భక్తాదులందరి కి పట్టణ సమీపంలో గల బంగ్లా కుంట మెట్ట వద్ద ప్రతి ఏడాది మధ్యాహ్నం వేళలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించనున్న చలి వేంద్ర ఆంజనేయులు,కు .. భక్తీ చైతన్య పాదయాత్ర కమిటీ సభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

## రైతుసేవా కేంద్రం పక్కనే ఉన్న ఇంటి పట్టాను రద్దు చేయండి

– తహసీల్దార్‌ను కోరిన నెరణికి గ్రామస్తులు



**హొళగుంద, నవంబరు04, ప్రభాతవార్త;** మండల పరిధిలోని నెరణికి గ్రామంలో నిర్మాణంలో ఉనన రైతుసేవా కేంద్రం, విలేజ్ క్లీనిక్ పక్కన ఉన్న ఇంటి పట్టాను రద్దు చేయాలని గ్రామస్తులు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ సర్వేనంబర్ 495లో ఇచ్చిన ఇంటి పట్టాను రద్దు చేసి భవిష్యత్‌లో ఇతర ప్రభుత్వ భవనాలకు ఉపయోగపడేపరంగా అందుబాటులో ఉండేందుకు ఇచ్చిన ఇంటి పట్టాను రద్దు చేసి, గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయంపై ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతికి కూడా తెలియజేశామన్నారు. గ్రామంలో ప్రభుత్వ భూమిని ఎవరు కూడా ఆక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలోని ప్రభుత్వ స్థలాల్లో ఇచ్చిన పట్టాలను అన్ని కూడా రద్దు చేయాలని గ్రామస్తులు తహసీల్దార్ నిజాముద్దీన్‌ను కోరారు. గ్రామలంఓ తాగునీరు, డ్రైనేజీ సమస్య, పారిశుద్ధ్య పనులు, బ్లీచింగ్ ఫౌడర్ చల్లించడం వంటి పనులు చేపట్టడంలేదని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్‌ను వివరణ కోరగా, గ్రామాన్ని సందర్శించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. బోయ మల్లికార్జున, మఠం తిమ్మప్ప, ఉప సర్పంచ్ కురువ మల్లికార్జున, జొన్నగిరి మల్లన్నగౌడ్, రాంపురం వీరేష్, హరిజన గిరి, హరిజన గాదిలింగ, బోయ మల్లయ్య, మూలింటి రాజా, చాకలి సదాశివ, చాకలి గిరప్ప, మాల శీను, కురువ లింగప్ప, హరిజన నాగరాజు, కోటేహాల్ కాశీం, మఠం మహేష్, బోయ వెంకటేష్ పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన మిద్దె..



**కోసిగి, నవంబరు 4, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షానికి మందుల నరసమ్మ అనే వృద్దురాలు మిద్దె కూలింది.. సోమవారం అర్ధరాత్రి భారీగా వర్షం కురిసింది.. దీంతో కోసిగిలోని సిద్దప్పపాలెం మసీదు సమీపంలో నివాసం ఉంటున్న మందుల నరసమ్మకు చెందిన ఇల్లు ఒక్కసారిగా కూలింది.. దీంతో నరసమ్మకు నిలువ నీడ లేకుండా పోయింది.తీవ్ర ఇబ్బందులు పడుతూ నిరాశ్రయురాలైంది. కట్టుకున్న ఇల్లు కాస్తా కళ్లేదుటే కూలిపోవడంతో మందుల నరసమ్మ కన్నీటి పర్యంతమయింది.. ప్రభుత్వం వెంటనే స్పందించి గృహ నిర్మాణం కింద నూతన గృహంను మంజూరు చేసి ఆదుకోవాలని కోరింది..

## మొక్కుబడిగా గూడూరు మండల మీట్



**గూడూరు,నవంబర్ 4, ప్రభాతవార్త ః** స్థానిక మండల పరిషత్ కారా ్యలయంలో మంగళవారం ఎంపీపీ సునీత అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. కాస్తంత పాటుగా సాగిన మండల మీట్‌కు ఆయా గ్రామాల సర ్పంచులు,ఎంపిటీసీ సభ్యులు హజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు గత మూడు నెలల పాటు గ్రామ స్థాయిలో జరిగిన కార్యక్రమాల గురించి సభ్యులకు వివరించారు. ఆ తరువాత అధికారులంతా సమావేశాన్ని ముగించారు. మొక్కుబడిగా సాగిన మండల మీట ్‌కు గూడూరు ఎంపిడివో కృష్ణమోహన్ శర్మ, తాహశీల్దార్ వెంకటేష్ నాయక్,ఆర్‌డబ్యుఎస్ ఎ.ఐ ప్రసాద్,అంగన్‌వాడీ సూపర్ వైజర్ జరీనా, పి.ఆర్ ఎ.ఇ నాగరాజు,మునగాల సర్పంచ్ గోపాల్,ఎంపిటీసీ మద్దిలేటి,నాగలాపురం సర్పంచ్ నయోమి,జులకల్ సర్పంచ్ విద్యావతమ్మ పాల్గొన్నారు.

## రాళ్లసాను రహదారికి మరమ్మతులు చేయండి



**హొళగుంద, నవంబరు04, ప్రభాతవార్త;** హొళగుంద మండలంలోని ఆదోని రోడ్డు నుంచి రాళ్లసనుకు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. చినుకు పడితే బురదతో చిత్తడిగా మారిపోతుంది. అడుగు పెట్టలేని అధ్వాన స్థితికి చేరింది. అధ్వానంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని రాళ్లసాను వాసులు డిమాండ్ చేస్తున్నారు. వర ం కురిసిన ప్రతి సందర్భంలో ఈ రహదారిపై ఏర్పడిన గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో రోడ్డు కాలినడకన కూడా తిరగడానికి పనికి రాకుండా పోయిందని వారు వాపోయారు. ఇలాంటి రోడ్లలో ఎలా నడవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ రోడ్డును పరిశీలించి మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పడమర ప్రాతకోట జెడ్పీపాఠశాలలో సరస్వతి విగ్రహం పున:ప్రతిష్ఠ

**: విగ్రహాదాతలు 1995-96 బ్యాచ్ 10వతరగతి పూర్వపు విద్యార్థులు**



**పగిద్యాల, నవంబరు 4, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిద్యాల మండలం పడమర ప్రాతకోటలో మంగళవారం సరస్వతి విగ్రహం పున:ప్రతిష్ఠాకార్యక్రమం జరిగింది. 1995 -96 బ్యాచ్ 10వతరగతి పూర్వపు విద్యార్థులు సరస్వతి విగ్రహాన్ని అందజేయడంతో పున:ప్రతిష్ఠించారు. జూన్ మాసంలో పాఠశాలలోకి ప్రవేశించిన దుండగులు సరస్వతి విగ్రహం రాడ్డుతో కొట్టడంతో తలవిరిగిపోయింది. పోలీస్‌లకు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. నూతనంగా సర్వతి విగ్రహం ఏర్పాటు చేయాలని తలంపుతో సర్వతి విగ్రహాన్ని పూర్వపు విద్యార్థులు అందజేయడంతో మంగళవారం పురోహితులు బాలకృష్ణ ఆధ్వర్యంలో సరస్వతి విగ్రహ పున:ప్రతిష్ఠాకార్యక్రమంలో బాగంగా గణపతిపూజ, పున్యాహవాచనము, రక్షాబంధనము, రుత్వికరణము, నవగ్రహాల కలశము, వాస్తు అవాహనము, హోమం, గణపతి హోమం, నవగ్రహాలహోమం, సరస్వతి హోమం, వాస్తుహోమం, పూర్ణాహుతి, అనంతరం సరస్వతి విగ్రహపున:ప్రతిష్ఠాకార్యక్రమము కనులపండుగగా జరిగింది. సరస్వతిదేవికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. అనతరం తీర్థప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మెన్ మిద్దె బాబు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**జెడ్పీపాఠశాలను సందర్శించిన ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర :**



సరస్వతి విగ్రహపున:ప్రతిష్ఠకార్యక్రము అనంతరం ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర జెడ్పీపాఠశాలను సందర్శించారు. పాఠశాలలో గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ఎస్ఐ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన పాఠశాల ముగిసిన అనంతరం ఇతరులను పాఠశాలలోకి ఎవ్వరిని రానివ్వరాదనీ, అందుకు మీరే బాద్యులనీ వాచ్‌మెన్‌కు చెప్పారు. పాఠశాలలో గతంలో సీసీ కెమరాలను ఏర్పాటు చేయగా దుండులు వాటిని తొలగించారనీ చెప్పారు. ఆలాంటి సంఘటనలు జరగ కుండా గ్రామస్తుల సహకారంతో రెండు దిక్కుల సీసీ కెమరాలను ఏర్పాటు చేస్తే ఏలాంటి సంఘటనలకు తావుండదనీ తాముకూడా ప్రత్యేక దృష్టిసారిస్తామనీ ఎస్ఐ నరేంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, తెలుగు ఉపాధ్యాయులు స్వామినాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రుల కమిటీ చైర్మెర్ మిద్దెబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖ మంత్రిపై ఆలూరు ఎమ్మెల్యే వ్యాఖ్యలు అర్థహితం

**- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**



**దేవనకొండ, నవంబరు04, ప్రభాతవార్త;** దేవనకొండ మండల సర్వసభ్య సమావేశంలో ఆలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే విరుపాక్షి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ల బొజ్జమ్మ తీవ్రంగా స్పందించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మీ వైసీపీ ప్రభుత్వ కాలంలో రైతులకు ఎన్నో అన్యాయాలు జరిగాయి, వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు ఇవ్వకుండా రైతులను నిర్లక్ష్యం చేశారన్నారు. కానీ మా కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుందన్నారు. వ్యవసాయ పరికరాలు, ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. మీరు కల్తీ మందులు అమ్మడం, స్కామ్‌లలో పాల్గొనడం మీకు అలవాటే నని ఆరోపించారు. ఆలూరు ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు మీకు, దమ్ము ఉంటే అసెంబ్లీలో మాట్లాడాలని సూచించార. హాస్యాస్పద వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉల్లి పంటలు తీవ్రంగా నష్టపోయారు, రైతుల కష్టాలను గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు హెక్టారుకు రూ.50 వేలు పరిహారం ప్రకటించడం జరిగిందని, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉల్లి, పత్తి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కూడా ప్రారంభ మయ్యిందని, రైతుల దిగుబడులను సీసీఐకు తరలిస్తున్నారన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా ఆలూరు ఎమ్మెల్యే మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఇది నిజమైన రైతు ప్రభుత్వమని, రైతు పక్షపాత కూటమి ప్రభుత్వమని తెలిపారు. ఇకనైనా ఆలూరు ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకోవాలన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన అధికారులు

**: రైతులతో వివరాల సేకరణ : సీసీఐలో పత్తిని విక్రయించాలి : మండల వ్యవసాయ అధికారి గణేష్**

**మంత్రాలయం, నవంబరు 4, ప్రభాతవార్త;**



మండల పరిధిలోని కల్లుదేవకుంట, చిలకలడోణ గ్రామాల్లో రైతులు సాగుచేసిన పత్తి పంటను మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ మంగళవారం పరిశీలన చేశారు. గత కొద్ది రోజులుగా మండలంలోని అన్ని గ్రామాల్లో కురుస్తున్న వర్షానికి రైతుల చేతికి వచ్చిన పత్తి పంట దిగుబడి తగ్గడంతో రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎకరా పొలానికి ఎంత మొత్తంలో దిగుబడి వస్తుంది, ఈ వర్షాలతో రైతులు ఏమైనా నష్టపోతున్నారా తదితర వివరాలను తెలుసుకున్నారు. అనంతరం భూమాత రక్షణ కమిటీ శిక్షణ, పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి సారవంతాన్ని పెంచడం, ఎరువుల అక్రమ నిల్వలు, పంటలకు ఎంత మేరకు ఎరువులు వినియోగించాలి తదితర వాటిపై చర్చించారు. మండలంలోని రైతులు పత్తి పంటను సీసీఐ ద్వారా విక్రయించాలని సూచించారు. ఏఈఓ తిరుమల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇస్రత్‌బాషా, వీఏఏలు లక్ష్మిరెడ్డి, జీవన్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ అధికారుల సలహాలను పాటించాలి

**- ఏఓ ఆనంద్‌లోకాదళ్**



**హొళగుంద, నవంబరు 4, ప్రభాతవార్త;** రైతులు వ్యవసాయ అధికారుల సలహాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏఓ ఆనంద్‌లోకాదళ్ అన్నారు. మంగళవారం మండలంలోని హొళగుంద -4 రైతుసేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పత్తి కొనుగోలుపై అవగాహన కల్పించారు. మండలంలో పత్తిని సాగుచేసిన రైతులు కనీస మద్దతు ధర రూ.8110కు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ సెంటర్‌లలో అమ్ముకోవచ్చన్నారు. ఈ క్రాప్ బుకింగ్‌లో నమోదు చేసుకున్న రైతులు రైతుసేవా కేంద్రాలను సంప్రదించి కిసాన్ కపాస్ యాప్లట రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పత్తిలో తేమశాతం 8 శతం ఉంటే కనీస మద్దతు ధర రూ.8110గా ప్రభుత్వం సీసీఐ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మండలంలో క్రాప్ బుకింగ్ ప్రకారం 36,885 ఎకరాల్లో పత్తి సాగు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా క్రాప్ బుకింగ్ నమోదు చేయకుంటే సంబంధిత రైతుసేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవలని సూచించారు. ఏఈఓ విరుపాక్షి, వీఏఏ కృష్ణనాయక్, వీహెచ్ఏ రమేష్, లక్ష్మన్న, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి

**హొళగుంద, నవంబరు04, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన హొళగుందలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని టీడీపీ పార్టీ నాయకులు, రైతు సంఘం నాయకులు మంగళవారం మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ఆనంద్‌లోకాదళ్‌ను కోరారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి, నాయకులు అయ్యప్పరెడ్డి, ఎర్రిస్వామి, రమేష్‌రెడ్డి, సురేష్, బసవరాజు, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, బసవరాజు, రైతులు కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేయాలని విన్నవించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఏఓ తెలిపారు.

# భవిత స్కూళ్ళకు పూర్వపు విద్యార్థుల ఔదార్యం

**నందికొట్కూరు, నవంబరు 4, ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని భవిత స్కూళ్ళకు పూర్వపు విద్యార్థులు బీరువాలు, బెంచీలు, పలకలు, ప్లేట్స్ వాటర్ క్యాన్లు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మంగళవారం పల్లె ప్రియాంక సేవా సమితి పూర్వపు విద్యార్థి సఘం నాయకులు భవిత స్కూళ్ళలోని దివ్యాంగులైన చిన్నారుల ఎదుగుదలకు తమ వంతు సహాయంగా అందజేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావవు, నరసింహ్మారెడ్డి, శివరాముడు, శ్రీరామ థియేటర్ల అధినేత ఎం.రామిరెడ్డి, వెంకటరావు, వెంకటయ్య, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే గోల్డ్‌మెడలిస్టుకు రాజారెడ్డి అభినందనలు



**బనగానపల్లె, నవంబరు 4, ప్రభాతవార్తః** కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించిన సాయిచరణ్ తేజ్‌ను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కర్నాటక స్పోర్ట్స్ అథారిటీ అఫ్ కర్నాటక వైస్ చైర్మన్ మరియు అల్ ఇండియా సిటో రివ్యూకరాటే యూనియన్ ప్రెసిడెంట్ కయ్యోషి సిఎస్ అరుణ్ మచ్చయ్య ఆధ్వర్యంలో నవంబరు 1,2 తేదిల్లో మైసూర్ చాముండి విహార్‌స్టేడియంలో నిర్వహించిన నేషనల్ కరాటే చాంఫియన్‌షిప్‌లో పాల్గొని కటా కేటగిరి (అండర్-16-17)లో బంగారు పతకం సాధించారు.విజయానికి గుర్తుగా సాయిచరణ్ తేజను అభినందించారు. కరాటే నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. కరాటేతో విద్యార్థుల్లో శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. బాలికలకు ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరం అన్నారు.

# హనుమంతుగుండంలో పురుగులమందు తాగి వ్యక్తి మృతి

**కొలిమిగుండ్ల, నవంబరు 4, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని హనుమంతుగుండం గ్రామంలో మంగళవారం గ్రామానికి చెందిన దారా రమేష్ (30) పురుగుల మందు తాగి చనిపోవడం జరిగింది. మృతుని తల్లి రాజమ్మ తన కూమారుడు రమేష్ మరణంపై విచారణ చేయాలని కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ వద్దకు వచ్చి ఫిర్యాదుచేశారు. ఈఫిర్యాదుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున ్నట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు తెలిపారు.

# పశువుల్లో వచ్చు గర్భాశయ వ్యాధుల పట్ల శ్రద్ధ చూపాలి..

**: జిల్లా పశు సంవర్ధక డిప్యూటి డైరెక్టర్ రాజశేఖర్..**

**కొల్మాన్‌పేట(కోసిగి), నవంబరు 4, ప్రభాతవార్త**



పశువుల్లో వచ్చే గర్భాశయ వ్యాధుల పట్ల పాడి రైతులందరూ శ్రద్ద చూపి సరైన సమయంలో చికిత్స చేయించాలని కర్నూలు జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ రాజశేఖర్ అన్నారు.. మంగళవారం కోసిగి మండల పరిధిలోని కొల్మాన్‌పేట గ్రామంలో పాడి రైతులకు సంబందించిన పశువులకు చికిత్స చేసారు..ఆదోని పశుసంవర్ధక శాఖ డివిజనల్ డిడి వెంకటరమణ, అసిస్టెంట్ డైరెక్టర్‌కోసిగి పశువైద్యులుడాక్టర్ వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో గ్రామంలోని సుమారు 45 పశువులకుగర్భాశయ వ్యాధులపై చికిత్స చేసారు.. ఈ వ్యాధుల పట్ల అవ గాహన కలిగి ఉండాలని పాడి రైతులకు అవగాహన కల్పించారు..వర్షాభావ పరిస్థితుల్లోపశువులకు సంక్ర మించే వ్యాధులను ఎప్పటికప్పుడు గమనించి వెంటనే పశువైద్యులను సంప్రదించి సకాలం చికిత్స చేయించాలన్నారు.. గ్రామంలో కలియతిరిగి పశువులను గుర్తించి వాటికి ఉన్న పలు వ్యాధులపై చికిత్సలు చేసారు.. పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్‌కుమార్,ప్యారా సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఎపాల్గొన్నారు.

# అనారోగ్యసమస్యలతో సతమతమవుతున్న కుటుంబానికి అండగా కాపు జేఏసీ

**కర్నూలు విద్య, నవంబరు 4, ప్రభాతవార్తః**



తీవ్ర అనారోగ్యసమస్యలతో సతమత మవుతున్న కుటుంబానికి కాపు జేఏసీ అండగా నిలిచింది. అనంతపురం నగరానికి చెందిన సాయికుమార్‌కు బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతం వచ్చింది. అతని కుమారుడు వీరేంద్రకు పుట్టుకతోనే ఫిట్స్‌వ్యాధి ఉంది. ఈదశలో సాయికుమార్ భార్యకు క్యాన ్సర్ సోకింది. కటిక పేదరికంతో ఆర్థిక సమస ్యలతో కొట్టుమిట్టాడుతున్న ఆ కుటుంబానికి వైద్యం చేయించుకోవడమే పెనుభారంగా మారింది. వైద్యకోసం కర్నూలు సర్వజన వైద్యశాలలో చేరిన వీరి గురించి తెలుసుకున్న కాపు నాయకులు ఈ కుటుంబానికి అండగా నిలిచారు. హైదరాబాద్‌లో ఉన్నటువంటి మేడిది సుబ్బయ్య ట్రస్ట్ వారికి ఈ కుటుంబపరిస్థితులు వారి అనారోగ్య సమస్యలను వివరించారు. స్పందించిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ వ్యవస్థాపకులు వెంకటేశ్వర్‌రావు ఆ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటానని హామి ఇచ్చారు. హామి ఇవ్వడమే కాకుండా వెంటనే ట్రస్ట్ తరుపున ఆ కుటుంబంలో వున్న ముగ్గురికి మూడు నెలలకు సరిపడు అవసరమైన మందులతో పాటు మూడునెలలకు సరిపడు నిత్యావసర సరుకులు కూడ అందించారు.

# కార్తీకపౌర్ణమి వేడుకలకు తరలిరండి

**-పౌర్ణమి వేడుకలకు ముస్తాబైన వాసాపుర దేవాలయం**



**రుద్రవరం, నవంబరు 4, ప్రభాతవార్తః** కార్తీకపౌర్ణమి వేడుకలకు భక్తులు తరలి రావాలని రుద్రవరం, అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి మానస సరోవర లింగేశ్వరస్వాముల ఆలయ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, ఆలయ ఉపాధ్యక్షులు గెలివి రంగనాయకులుశెట్టి కోశాధికారి ఈడిగ నరసింహులు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ నేడు నిర్వహించబోయే కార్తీకపౌర్ణమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులవుదురని వారన్నారు. అలాగే కార్తీక పౌర్ణమి వేడుకలకు తరలివచ్చే భక్తాదులందరికి భోజన అల్పాహారం. భోజన సదుపాయాలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు.

# ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్‌లను మెయింటినెన్స్ చేయడానికి అనుమతివ్వండి

**- భగత్‌సింగ్ సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ యం.తాహేర్‌వలి - సూపరింటెండెంట్‌కు వినతి**



**ఆదోనిలీగల్, నవంబరు04, ప్రభాతవార్త;** ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిరుపయోగంగా ఉన్న రెండు అంబులెన్స్‌లను తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భగత్‌సింగ్ సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ యం.తాహేర్‌వలి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం అంబులెన్స్‌ల నిర్వహణ బాధ్యతలు తీసుకుని, వాటి ద్వారా పేదలకు సేవలు అందించేందుకు అనుమతి నివ్వాలని సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందించారు. యం.తాహేర్‌వలి మాట్లాడుతూ గతంలో ప్రజలకు సేవలు అందించిన ఈ రెండు అంబులెన్స్‌లు ప్రస్తుతం ఆసుపత్రి నుంచి వినియోగంలో లేవన్నారు. భగత్‌సింగ్ సుందరయ్య ఫౌండేషన్‌కు ప్రభుత్వం అనుమతినిస్తే ప్రభుత్వ నిబంధనల మేరకు వాటిని మెయింటీనెన్స్ చేస్తూ ప్రజలకు ఉచిత సేవలు అందిస్తామని విజ్ఞప్తి చేశారు. అంబులెన్స్‌ల నిర్వహణకు సంబంధించి పూర్తి బాధ్యత తమదేనన్నారు. వాహనాలకు అవసరమైన ఇన్సూరెన్స్, పాసింగ్ వంటి ధ్రువపత్రాలు, అలాగే చిన్నచిన్న రిపేర్లు చేయించుకుని వాటిని సిద్ధం చేస్తామన్నారు. వాహనాలకు ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత భగత్‌సింగ్ సుందరయ్య ఫౌండేషన్ భరిస్తుందని అగ్రిమెంట్ రాసి ఇవ్వడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల అవసరాలను, ముఖ్యంగా ఇబ్బందుల్లో ఉన్న పేదల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారికి మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వానికి ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఫౌండేషన్ సభ్యులు రామాంజనేయులు, పవన్, అంజి, మోహన్, లక్ష్మన్న, భీరప్ప, గాదిలింగ, మల్లికార్జున, దస్తగిరి పాల్గొన్నారు.

# కార్తీకమహోత్సవాలకు బీసీ రాజారెడ్డికి ఆహ్వానం



**బనగానపల్లె, నవంబరు 4, ప్రభాతవార్తః** మండలంలోని పసుపల గ్రామ సమీప కొండల్లో వెలసిన శ్రీగుండం మల్లికార్జునస్వామి దేవస్థానంలోజరిగే కార్తీక మాసోత ్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ఆహ్వానించారు. ఈమేరకు గ్రామస్థులు మంగళవారం బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా ఆహ్వానపత్రికను విడుదల చేయించారు. ఈనెల 17న కార్తీకమాస కడసోమవారం సందర ్బంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ వైద్యులతో మెగా ఉచిత వైద్యశిబిరం అంతరాష్ట్ర రాష్ట్రస్థాయిలో 6 పండ్ల విభాగంలో వృషభరాజముల బలప్రదర్శన పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్తీకమాసోత ్సవాల్లో పాల్గొని గుండం మల్లికార్జునస్వామివార్లను దర్శించుకోవాలని వారు బీసీ రాజారెడ్డిని కోరారు. టిడిపి నాయకులు కొండు భూషన్న, ఆలయ చైర్మన్ సిద్దేశ్వరప్ప,షేక్షావలి, బాల నాయుడు, మధు సూధన్‌నాయుడు, ఓబులేసు, తిరుపతినాయక్, జయనాయక్, ఆశోక్ నాయక్ పాల్గొన్నారు.

# వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణా తరగతి

**నందికొట్కూరు, నవంబరు 4, ప్రభాతవార్త:**




15 నుండి 60 సంవత్సరాల మధ్య చదువు రాని మహిళలు, పురుషులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు వయోజన విద్యా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎం.పి.డి.వో. సుబ్రమణ్యం శర్మ తెలిపారు. మంగళవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో వాలెంటీర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ ఏడాది జిల్లాలో మొత్తం ఒక లక్ష లక్ష్యాన్ని నిర్ధారించారు. ఇందులో డి.ఆర్.డి.ఏ. 50 వేలు,ఎన్ఆర్ఇజిఎస్ 20 వేలు, మెప్మా 25 వేలు టార్గెట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం ఫేస్ 1 కింద మహిళా వయోజన సెంటర్స్ ద్వారా పరీక్షలు నిర్వహించి అక్షరాస్యయత సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని ఎంపిడివో తెలిపారు. నందికొట్కూరు మండలానికి ఉపాధి హామీ-900లు, వెలుగు2 వేలు లక్ష్యాన్ని కేటాయించారన్నారు.శిక్షణలో వయోజన విద్యా అధికారి శ్రీనువాసులు, అక్షర ఆంధ్ర సంక్షిప్త వాచకం, అక్షర ఆంధ్ర సాధన, పత్రాలు మరియు ఇతర శిక్షణా మెటిరీయల్ పై వాలెంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం, ఏపివో, టెక్నికల్ అసిస్టెంట్లుచ సీసీలు, బుక్కీపర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు వాలెంటీర్లు పాల్గొన్నారు.

# వచ్చే మార్చిలోపు ప్రభుత్వ గృహా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి



**గోనెగండ్ల, నవంబరు, 4, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వార గృహాలను పొందిన లబ్దిదారులు 2026 మార్చి లోపు గృహ నిర్మాణపనులను పూర్తి చేసుకోవాలని జిల్లా డీఆర్‌డీఏ పీడీ వై.పీ.రమణారెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కేజీబీవీ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ గృహాలను జిల్లా డీఆర్‌డీఏ పీడీ వై.పీ. రమణారెడ్డి,ఎంపీడీవో మణిమంజరి,హౌసింగ్ డీఈ ప్రసాద్ పరిశీలించారు.అనంతరం ఎంపీడీవో సమావేశ భవనం నందు మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా డీఆర్‌డీఏ పీడీ వై.పీ. రమణారెడ్డి మాట్లాడుతూ మండలంకు పీఎంఏవై 1.0కింద 1632 గృహాలు మంజూరయ్యయని అందులో 597 గృహాల నిర్మాణ పనులు పూర్తి కాగా 917 గృహాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వచ్చే మార్చి లోపు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని లేని పక్షంలో ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద మంజూరైన గృహాలను ప్రభుత్వం రద్దు చేస్తుందని ఆయన తెలిపారు.ఆయా గ్రామాలలోని అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి గృహనిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకునేల చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ షేక్షావలి,ఏపీఎం హేమలత,ఎపీఎం మహమ్మద్ భాషా,పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్య పరిష్కారానికి అధికారులు సమిష్టగా కృషి చేయాలి

**ఆలూరు, నవంబరు 4, ప్రభాతవార్త:**



నియోజకవర్గమైన ఆలూరులో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి సూచించారు. మంగళవారం ప్రభుత్వ అతిథి గృహంలో నియోజకవర్గ స్థాయి ఆర్‌ఢభ్యూఎస్, పంచాయితీ అధికారులతో త్రాగు నీటి సమస్యపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 14 రోజులకు ఒకసారి నీళ్ళు ఎందుకు సరఫరా అవుతున్నాయి..ప్రజలు ధర్నాలు చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు,. బాపురం రిజర్వాయర్‌లో నీళ్ళు ఉన్న ఎందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపంలో కనీసం బోర్లు మరమ్మత్తులు కూడా చేయలేని పరిస్థితి ఉందని తెలిసందని కావున అధికారులు వెంటనే స్పందించి అందరు సమన్వయంతో పట్టణంలో నీటి సమస్య లేకుండా చూడాలని ఆమె అధికారులకు తెలిపారు.

# అమ్మాయిల క్రికెట్ ఆట స్ఫూర్థిదాయకం



**తుగ్గలి, నవంబరు 4, ప్రభాతవార్త:** ప్రపంచ కప్ మహిళా క్రికెట్ విజేత భారత దేశ యువతుల ఆట స్ఫూర్తిదాయకమని తుగ్గలి హైస్కూల్ హెచ్‌ఎం ఆగస్టిన్, వ్యాయామోపాధ్యాయుడు చందునాయక్ అనానరు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో విద్యార్థులు క్రికెట్ విజోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేడు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నరని, బాల్యం నుండి చదువుతో పాటు క్రీడల్లో కూడా వారి తల్లిదండ్రులు ప్రోత్సాహం అందిస్తే ప్రపంచ దిగ్గజాలుగా పేరు, ప్రతిష్టలు సంపాధిస్తారని, ఈ ప్రపంచ కప్ క్రికెట్ మహిళా టీమ్ ఇండియా నిరూపించిందని వారు తెలిపారు. 47 సంవత్సరాల సుధీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఈ విజయం 1983, 2011 ప్రపంచ కప్ విజయాల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోందన్నారు. ఉపాధ్యాయులు శ్రీను, గంగ, ఆలీ, సుధాకర్, చందు, భీమేశ్వర, సౌభాగ్య, నూర్జహాన్, నాయుడు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో సిసిరోడ్డు పనులకు భూమి పూజ

**వెల్దుర్తి, నవంబర్ 4, ప్రభాతవార్త :**



వెల్దుర్తి పట్టణంలోని 4వ వార్డులో జడ్పీటిసి నిధులతో వేస్తున్న సిసి రోడ్డు పనులకు మంగళవారం భూమిపూజ కార్యక్రమాన్ని తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్‌గౌడ్ టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు పట్టణంలోని పలు కాలనీల్లో ప్రజలు తమకు సిసిరోడ్డు,డ్రైనేజీ,త్రాగునీటిపైపులైన్ కావాలని ఎన్నికల సమయంలో తమను అడిగారన్నారు. వారి విన్నపం మేరకు ఎమ్మెల్యే సహకారంతో జడ్పీటిసి నిధుల క్రింద ఈ సిసి రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు.రాబోవు కాలంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో అబివృద్దిపనులు చేస్తామన్నారు. మాజీ జడ్పీటిసి ఐజయ్య,నాయకులు నాయకంటి గిడ్డయ్య,హరి పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకోవాలి



**నందికొట్కూరు, నవంబరు 4, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ భారీ వర్షాల వల్ల నష్టపోయిన పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు డిమాండడ్ చేశారు. మంగళవారం వర్షం నీటితో నిండి పోయిన పోగాకు పంటను పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతు పొగాకు రైతుకు ఎకరాకి దాదాపు లక్ష రూపాయలు వరకు నష్ట వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.50 వేలు నష్టపరిహార ఇవ్వాలన్నారు. జిల్లాలో చాల మండలాలలో ఇదే పరిస్థితి నెలకొందని కావున ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో సర్వే చేయించి నష్ట పరిహారం అంధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వేల్పుల ఏసన్న,శ్రీరాములు, టి.నరసింహ్ములు, వెంకటరమణ, మహిళా సంఘం నాయకురాలు బీబీ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష దీపోత్సవానికి మాజీ సర్పంచ్‌కు ఆహ్వానం



**మద్దికెర, నవంబరు04, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలోని మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వర్‌రెడ్డిని రజతోత్సవ సేవాలాల్ మహరాజ్ మరియు జగదాంబ మాతా ఉత్సవం, కార్తీక పౌర్ణమి లక్ష దీపోత్సవానికి లక్ష్మీదేవి రమానాయక్ దంపతులు మంగళ వారం నాడు ఆహ్వానించారు. రిటైర్డ్ ఐపీఎస్ ఐజీపీ ఆధ్వర్యంలో జరుగుతాయని వారు తెలిపారు. మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించడం జరిగిందని వారు చెప్పారు.

# యాగంటిదేవస్థానానికి ఎల్‌ఈడి బల్బులు విరాళం



**బనగానపల్లె, నవంబరు 4, ప్రభాతవార్తః** మండలంలోని శ్రీయాగంటి శ్రీఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి యనకండ్ల గ్రామం వద్ద శ్రీజయజ్యోతి సిమెంట్స్‌యాజమాన్యం రూ.2.20 లక్షల విలువచేసే 40 క్రామ్టన్ ఎల్‌ఈడి బల్బులను విరాళంగా అందజేశారు. మంగళవారం మేనేజర్ గురివిరెడ్డి శివప్రసాద్‌లు ఈబల్బులను ఆలయ కార్యనిర్వాహణ అధికారి పాండురంగారెడ్డి, యాగంటిపల్లె మౌలీశ్వర్‌రెడ్డికి అందజేశారు. సాధుకొట్టం రామశేఖర్, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ అప్లికేషన్‌ల అదారముగాడిజిటల జనాబా గణన విదానము

**నంద్యాల, నవంబరు 4, ప్రబాతవార్తప్రతినిధి :**



సెన్సస్ ప్రీటెస్ట్ శిక్షణా కార్యక్రమం నవంబరు 4నుండి 6వ తేది వరకు ఉదయంయ 9.30 నుండి సాయంత్రము 5.30వరకు కొనసాగుతుందని జేసి కార్తిక్ చెప్పారు. ఈసందర్భముగా జేసి మాట్లాడుతు సెన్సస్‌ప్రీటెస్ట్ జనాబా గనన ప్రక్రిమయ డిజిటల్ డేటా సేకరణ విదానము ప్రజలతో సమన్వయం మరియు ఫీల్డ్‌లో అనుసరించాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై విస్తృత అవగాహణ కల్పించబడుతుందని చెప్పారు.

# నేలబెలుంలో సిఐ రమేష్ బాబు దంపతుల పూజలు

**కొలిమిగుండ్ల, నవంబరు 4, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామసమీపంలో గల నేలబెలుం మల్లేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక రెండవ సోమవారం సందర్భంగా కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు కుటుంబ సమేతంగా వెళ్లి స్వామివారిని దర్శించుకున్న సందర్భంగా బందార్లపల్లె గ్రామానికి చెందిన పెద్దలు సిఐ రమేష్‌బాబుకు సన్మానించారు. రాఘవ, యాతం చంద్రహాస్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# పిఎం జన్మన్ క్రింద చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, నవంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:**

మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం జన్మన్) క్రింద గిరిజన గూడాల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ గారు పిఎం జన్మన్ మరియు ధర్తి ఆబా జంజాటియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వెంకటశివ ప్రసాద్, హౌసింగ్ పీడీ శ్రీహరి గోపాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పిఎం జన్మన్ కింద మొత్తం 556 ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, ఇప్పటివరకు 18 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. గ్రౌండింగ్‌లో ఉన్న 281 ఇళ్లు, ఇంకా ప్రారంభించని 257 ఇళ్లను వెంటనే



ప్రారంభించి, మార్చి 31వ తేదీ నాటికి అన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ హౌసింగ్ పీడిని ఆదేశించారు. కపిలేశ్వరం నుండి జనాలగూడెం వరకు 7.1 కిలోమీటర్ల రహదారి నిర్మాణం నాణ్యతతో డిసెంబరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. వెలుగోడు, కొట్టాలచెరువు, బైర్లుటి గూడెలలో కేటాయించిన వసతి గృహాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి కనెక్షన్లు అవసరమైన చోట ఇవ్వాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను, అలాగే సెల్ టవర్ల ఏర్పాటు కోసం అనువైన స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ధర్తి ఆబా జంజాటియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద గులాంఅలియాబాద్ తాండా, రాళ్లకొత్తూరు గ్రామాలకు 116 ఇళ్లు కేటాయించ బడ్డాయని, వాటి నిర్మాణాన్ని కూడా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా 7 సీసీ రోడ్లు, వాటర్ సప్లై, విద్యుత్ కనెక్షన్లు వంటి మౌలిక పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డులకు సంబంధించి జిల్లాలో ఇంకా 1,779 కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పిఎం ఉజ్వల యోజన కింద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, గిరిజన గూడాల్లోని అందరికీ గ్యాస్ కనెక్షన్లు అందించాలన్నారు. బైర్లుటి గూడెం, గులాంఅలియాబాద్ తాండాలలో ఏర్పాటైన నైపుణ్య కేంద్రాల ద్వారా యువతకు ఉపాధి కల్పించాలన్నారు. జ్యూట్ బ్యాగ్స్, ప్రసాద కప్స్, నన్నారి తయారీ వంటి చిన్నతరహా కార్యకలాపాల్లో పాల్గొనే గిరిజన మహిళలకు అవసరమైన చేయూతను అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# కార్తిక పౌర్ణమి,కోటిదీపోత్సవ ఏర్పాట్లపై.. సమీక్ష



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు4, ప్రబాతవార్త :**

నేడు శ్రీశైల క్షేత్రంలో జరుగనున్న కార్తిక పౌర్ణమి మరియు నవంబరు 14వ తేదిన జరుగబోయే కోటి దీపోత్సవం ప్రత్యేక ఏర్పాట్లపై శ్రీశైలదేవస్థానం ఈవో ఎం.శ్రీనివాస రావు మంగళవారంనాడు పరిపాలన భవన సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయా శాఖాధిపతులు,అన్ని విభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.ఈవో మాట్లాడుతూ కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్ది అనుగుణంగా క్యూలైన్ల వద్ద ఇబ్బందులు లేకుండా చేయాలని ఆదేశించారు. అధికారులందరు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.పాతాళగంగ వద్ద కార్తిక స్నానాల చేసే భక్తులు ఘాట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండేలా చేయాలని తెలిపారు.నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం ఏర్పాట్లన్ని కూడా ప్రణాళికబద్దంగా ఉండాలన్నారు.కోటి దీపోత్సవంలో పాల్గొనే భక్తులు 12వ తేదిన సాయంకాలం గం.5:00లకు దేవస్థాన కార్యలయంలోని ప్రజాసంబందాల విభాగంలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు.

## ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ని కలిసిన మండల టిడిపి నాయకులు..!



**పెద్దకడబూరు నవంబర్ 4 ప్రభాతవార్త :**

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డిని పెద్దకడబూరు మండల టిడిపి నాయకులు మంగళవారం కలిశారు టిడిపి మండల అధ్యక్షులు జి మల్లికార్జున చిన్న తుంబలం సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప క్లస్టర్ ఇంచార్జ్ కంబదహాల్ మురళీకృష్ణ టిడిపి మండల కార్యదర్శి రామాంజనేయులు నాగలాపురం టిడిపి నాయకులు అన్నమయ్య హెచ్ మురవణి టిడిపి నాయకులు శివ తదితరులు ఎమ్మెల్యే బివిని కలిశారు మాజీమంత్రి బివి మోహన్ రెడ్డి తమ మండలానికి ఎంతో సేవ చేశాడని ఆయన కుమారుడిగా తమ మండల అభివృద్ధికి సహకార అందించాలని విజ్ఞప్తి చేసినట్లు టిడిపి నాయకులు విలేకరులకు తెలిపారు మరి ముఖ్యంగా ఎల్ ఎల్ సి కాల్వకు మార్చి చివరి వరకు సాగునీరు అందేలా ప్రభుత్వ పెద్దలతో చర్చించాలని కోరారు ఎల్ఎల్సీ కాలువ నీటి ద్వారా పెద్దకడబూరు మండలానికి సాగు తాగు అందుతుందని లేకపోతే వచ్చే వేసవిలో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు ప్రభుత్వ పెద్దలు , జిల్లా అధికారులతో మాట్లాడి ఎల్ఐసి కాలువకు నీరు అందేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు

## ప్రైవేటును ఆపాలంటూ వైకాపా పల్లెబాట..!



**డోన్, నవంబర్ 4: ప్రభాతవార్త:**

డోన్ నియోజకవర్గంలోని ఇందిరాంపల్లిలో వైఎస్సార్‌సీపీ నేతలు "ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు రంగానికి ఇవ్వొద్దు" అంటూ పల్లెబాట చేపట్టారు. రచ్చబండ వద్ద కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన మెడికల్ కాలేజీలు పేదలకు వరమని, వాటిని ప్రైవేటు చేయడం ప్రజా హక్కులకు విరుద్ధమని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పిటిసి బద్దల రాజకుమార్, వైస్ ఎంపీపీ ఎర్రి స్వామి, వైకాపా మండల కన్వీనర్ సోమేశ్ యాదవ్, ఫోర్‌మెన్ కమిటీ సభ్యుడు మల్యాల భాస్కర్‌రెడ్డి, దొరపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## అడవి సంపదపై ఆధారపడిన జీవితాలకు అవకాశం ఇవ్వండి

**– నల్లమలలో జీవించే ప్రజలకు మరో అవకాశం ఇవ్వాలంటూ ఎఫ్‌డి విజయ్‌కుమార్‌తో సమావేశం**



**ఆత్మకూరు,నవంబర్04,ప్రభాతవార్త:**

శ్రీశైలం – నాగార్జునసాగర్ పెద్దపులుల అభయారణ్యం పరిధిలో అడవి సంపదపై ఆధారపడిన నిరుపేద కుటుంబ జీవితాలకు అటవీశాఖ అధికారులు అవకాశం కల్పించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మంగళవారం ఎన్ఎస్‌టిఆర్ నంద్యాల సర్కిల్ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్‌కుమార్ ఐఎఫ్ఎస్‌తో ముఖాముఖిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అడవికి సమీపంలో నివశిస్తున్న నిరుపేద కుటుంబాలు చెంచు గిరిజనులు, మేదరులు కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకోని అటవీశాఖ ఉన్నతాధికారిగా ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపాలని తెలిపారు. నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేద కుటుంబాలు ఒక్కప్పుడు అడవిపై ఆధారపడి తమ జీవితాలను కొనసాగించే వారని అన్నారు. అటవీశాఖ ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన చట్టాలు అమలు చేయడంతో అడవికి సమీపంలోని ఎంతో మంది నిరుపేదలు స్వయం ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను అటవీశాఖ అధికారులు తక్షణమే పరిష్కరించే విదంగా చొరవ తీసుకోవాలని ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఎఫ్‌డి విజయకుమార్‌ను కలిసి విన్నవించారు. నిరుపేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించే విదంగా అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో మరోసారి విన్నవించే విదంగా చర్యలు తీసుకుంటామని నంద్యాల సర్కిల్ ఎఫ్‌డి ఫీల్డ్ డైరెక్టర్ విజయకుమార్, ఐఎఫ్ఎస్ ఎంఎల్ఏకు సానుకూలంగా స్పందించారు. వీరి వెంటా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేసికెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, నియోజకవర్గ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో.. జిల్లా ఎస్పీ

**మంత్రాలయం, నవంబరు04, ప్రభాతవార్త;**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ మంగళవారం మంత్రాలయంకు వచ్చారు. వీరికి శ్రీ మఠం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని మంగళహారతులు ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షింతలతో ఆశీర్వదించారు. వీరి వెంట ఎస్ఐ శివాంజల్, పీఆర్ఓ వ్యాసరాజచారి తదితరులు ఉన్నారు.

**– లక్ష దీపోత్సవం ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ ఆరా...**



**– శ్రీ మఠంలో జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్**

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో లక్ష దీపోత్సవం కార్యక్రమంపై జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆరా తీశారు. మంగళవారం శ్రీమఠం చేరుకున్న ఆయనకు శ్రీమఠం ధార్మిక అధికారి శ్రీపతి, సహాయక పీఆర్వో హొన్నొళ్లి వ్యాసరాజాచార్, ఎస్ఐ శివాంజల్ సిబ్బందితో స్వాగతం పలికారు. ముందుగా గ్రామదవేత మంచాలమ్మను, శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళహారతులు చేపట్టారు. అనంతరం ఆయనకు శ్రీమఠం దివాన్ శేష వస్త్రం, ఫల మంత్రాక్షింతలతో మెమోంటో అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈనెల 5వ తేదీన బుధవారం కార్తీక పౌర్ణిమను పురస్కరించుకుని పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో శ్రీమఠంలో జరిగే లక్ష దీపోత్సవంతోపాటు తుంగభద్ర నది తీరంలో తుంగా హారతి కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్‌లు తగిన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**కొత్తపల్లె, నవంబరు 5, ప్రభాతవార్తః**

అధికారులు మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తపల్లె ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈకార్య క్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా అయాశాఖల అధికారులు వారియొక్క ప్రగతి నివేదికను చదవి వినిపించారు. జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో శివపురం వంతెన నిర్మాణం, రైతులకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, రహదారి వెంటపడ్డ గుంతలు, మలుపుల వద్దచెట్లు, తుఫాన్ వల్ల నష్టపోయిన వారికి సహాయకచర్యలు వంటి పలు సమస్యలు పరిష్కారానికి కృషిచేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో నందికుంట, ఎం లింగాపురం, బావాపురం ప్రధాన రహదారులపై నీరు నిల్వఉండడం వల్ల ప్రయాణానికి ఇబ్బందిగా ఉందన్నారు. సంబంధిత అధికారులు వారంలోగ సమస్యలు పరిష్కరించాలని లేదంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా నందికుంటలో గుర్రపుడెక్క సమస్య గతంలో హెచ్చరించినా ఇంతవరకు పరిష్కారం కాకపోవడంపై



సంబంధిత అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతిరైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పంటనష్టాన్ని తహశీల్దార్, వ్యవసాయ అధికారులు కలిసి నష్టపోయిన పంటపొలాల్లో పర్యటించి పంట నష్టాన్ని గుర్తించాలన్నారు. జానాలగూడెం, సిద్దేశ్వరం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి వివరాలు సేకరించాలన్నారు. మత్స్యశాఖ అధికారులు చేపపిల్లలను కృష్ణానదిలో వదలకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని మండిపడ్డారు. తుఫాన్ సమయంలో ముందుగా అంచనా వేసి ఎక్కడ ఎలాంటి నష్టం జరగకుండా అధికారయంత్రాంగాన్ని ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేసిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. తుఫాన్ ఇబ్బందులు పడ్డ ప్రజలకు సకాలంలో చర్యలు చేపట్టిన అధికారులను అభినందించారు. ఈసమావేశంలో నందికొట్కూరు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్రయాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, నాగపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, తహశీల్దార్ ఉమా రాణి, డిప్యూటి ఎంపీడిఓ సుబ్బారావు, సర్పంచ్‌లు చంద్రశేఖర్‌యాదవ్, మణెమ్మ,లక్ష్మీదేవి, విజయ్‌కుమార్, శోభలత, జమిలాబి, మాశమ్మ, వైస్ ఎంపీపీ జయమ్మ, ఎంపిటిసిలు శివన్న, స్రవంతి, ముబినా బేగం, రమీజాబీ, అయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు మారుపేరు శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి

**: మొంథా తుపాన్ వరదలో ప్రజల వెంట నడిచిన ఎంఎల్ఏకు ఘన సన్మానం**

**: నియోజకవర్గంలో రాబోయో ఎన్నికల్లో ఆర్యవైశులకు పెద్దపీఠ**

**: పెద్దఎత్తున్న ప్రజల అభిమానాల మధ్యలో ఎంఎల్ఏ సేవలు**

**: ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రత్యేక స్థానం శ్రీశైలానికి దక్కడం హర్శం**

**: రాష్ట్ర రాజకీయాలలో ప్రత్యేక ముద్రవేసుకున్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**

**: ఆత్మకూరు ఆర్యవైశ్య ఉపాధ్యాక్షులు టిడిపి నాయకులు కొప్పరపు రవిప్రసాద్**



**ఆత్మకూరు,నవంబర్04,ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొంథా తుపాన్‌తో ప్రజలను అతలకుతలం చేసి భారీ వరదలో ప్రజలకు ఆపారనష్టం కల్పించకుండా ముందస్తు ప్రణాళికలతో కూటమి నేతలు అధికారులను అప్రమత్తం చేసి శ్రీశైలం నియోజకవర్గంలో ప్రజా సేవకు మారుపేరు... ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అని ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యాక్షులు టిడిపి నాయకులు కొప్పరపు రవిప్రసాద్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం, ఆవార్డు అందుకున్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని పూలమాల శాలువతో ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకుడు మాట్లాడుతూ కూటమి పాలనలో ఆర్యవైశులను రాజకీయంగా నియోజకవర్గంలో పెద్దపీఠ వేసే విదంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో ఆర్యవైశులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే విదంగా తమదైన శైలిలో రాజకీయాలు కొనసాగిస్తూ ప్రజా సేవ కోసం పాటుపడుతూ కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి అంటూ ముందుకు వెళ్తూ మొంథా తుపాన్‌లో నియోజకవర్గంలో ప్రజలకు వెన్నంటిగా ఉండి భారీ వరదలు సహితం లెక్కచేయకుండా మహనంది, బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు, ప్రాంతాలలో రైతులను ప్రజలను నేను ఉన్నానంటూ భరోసా కల్పిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజా పాలనలకు పెద్దపీఠ వేసిన ఏకైక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అని కొనియడారు. రాష్ట్రంలో రాయలసీమ రాజకీయాలలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక స్థానం దకి ్కంచుకోవడం హర్శించదగ విషయమని అన్నారు. రాబోయో స్థానిక సంస్థ ఎన్నికల్లో ఆర్యవైశులకు నియోజకవర్గ స్థాయిలో ఎంపిటిసి, జడ్‌పిటిసి, ఎంపిపి, కౌన్సిలర్ల రాజకీయంలో పెద్దపీఠ వేయనున్నారని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రజా సమస్యల కోసం అభివృద్ధి, సంక్షేమం, వరద సహాయ చర్యలు చేపడుతూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమర్దవంతంగా కొనసాగే కూటమి పాలనకు ప్రజా సేవకుడిగా రాష్ట్రంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తన దైన రాజకీయాలు కొనసాగిస్తున్నారని వివరించారు. వీరి వెంటా టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, తదితరులు ఉన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో భద్రతకు భరోసా..



**: విజిబుల్ పోలీసింగ్ బలోపేతంపై జిల్లా ఎస్పీ ఆదేశాలు..**

**కర్నూలు, నవంబర్ 04, ప్రభాతవార్త :**

జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. వాహనాల తనిఖీలు: అనుమానాస్పద వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలపై అవగాహన: ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు పోలీసులు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని సూచిస్తున్నారు. రహదారి భద్రత నిబంధనలు: రహదారి భద్రతను పెంపొందించేందుకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నియమాల ఉల్లంఘనలపై చర్యలు: మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకునే వారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు.

## బంగారమ్మ అవ్వ గుడికి విరాళం.

**: అందజేసిన గుడిసె ఆది కృష్ణమ్మ.**



**ఆదోని నవంబర్ 04 ప్రభాతవార్త :**

ఆదోని మండలం గనేకల్ గ్రామంలో శ్రీ బంగారమ్మ గుడి పునర్నిర్మాణం జరుగుతుంది అందుకోసం గ్రామ పెద్దలు కోరిక మేరకు శ్రీ బంగారం అవ్వకు గుడికి తోచిన సహాయం ఇవ్వడం జరిగింది ఆ బంగారం అవ్వ ఆశీస్సులు నాకు మరియు ఆదోని నియోజకవర్గం ప్రజలకు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కనేకల్ గ్రామ పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎక్స్ సర్పంచ్ కమిటీ మాధవ్ మల్లయ్య, బంగారు బాబు, ఎల్లప్ప, సుంకన్న సవారి తిమ్మప్ప లక్ష్మన్న మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## మార్చి చివరి వరకు రైతులకు సాగు నీరు ఇవ్వాలి..

**: జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి : డిసి చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి**



**పెద్దకడబూరు నవంబర్ 4 ప్రభాతవార్త :**

జిల్లాలో పశ్చిమ ప్రాంత రైతులకు ఎల్ ఎల్ సి ద్వారా మార్చి చివరి వరకు సాగునీరు అందించాలని డిసి చైర్మన్ నరవ రమకాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఏ సిరి కి విజ్ఞప్తి చేశారు మంగళవారం సాగునీటి విషయమై టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి నరవ రమాకాంత్ రెడ్డి మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి టిడిపి మండల కన్వీనర్ జి మల్లికార్జున మురళీకృష్ణ, కందనాతి నరసప్ప రామాంజిని తదితర టిడిపి నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోయారని రెండో పంటకు ఎల్ఎల్సీ ద్వారా సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు తుంగభద్ర డ్యామ్ కు గేట్లు మరమ్మతుల పేరుతో నీటిని డిసెంబర్ కి బంద్ చేస్తారని ప్రచారం జరుగుతుండడంతో రైతుల ఆందోళన చెందుతున్నారని కలెక్టర్ కు వివరించారు నీటి విషయమై ఇరిగేషన్ అధికారులకు మార్చి చివరి వరకు నీరు అందేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు ఎల్ ఎస్ కి నీరు డిసెంబర్లోనే బంద్ అయితే తాగు సాగునీటి కి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు ప్రజలు రైతుల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని మార్చి చివరి వరకు ఎల్ఎల్సీ కాలువకు నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుకోరారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిఒక్కరూ స్వదేశీ వస్తువులనే వినియోగించాలి

**– బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ**

**– ఆత్మనిర్భర్ భారత్ కరపత్రాలు విడుదల**

**కౌతాళం, నవంబరు04, ప్రభాతవార్త;**

ప్రతిఒక్కరూ స్వదేశీ వస్తువులనే వినియోగించాలని బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రమైన కౌతాళంలోని అక్కమ్మతోటలో బీజేపీ మండలాధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి, బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయే సా ్థనిక సంస్థలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ఇప్పటి నుంచే మండల కమిటీ, ప్రతి గ్రామంలోని బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల అధ్యక్షులు ప్రతిఒక్కరు కూడా పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆత్మనిర్బర్ భారత్ కార్యక్రమం యొక్క కరపత్రాలను, స్వదేశీ వస్తువులనే వాడాలని పిలుపునిస్తూ స్టిక్కర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు వెంకన్న, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విజయ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రామంజి, మండల ట్రెజరర్ లింగన్న, బీజేపీ ఎస్సీ మోర్చా మండలాధ్యక్షులు రమేష్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు రాజశేఖర్, అంగిడి లింగన్న, మల్లేష్, నింగప్ప, హాల్వి బసవరాజ్‌స్వామి, శివరాంగౌడ్, జంగ్లీబాషా, కృష్ణానంద, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

